ప్రజాశక్తి

ఆదివారం 9 నవంబరు 2025 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



ఇళయరాజా సంగీత విభావరికి హాజరైన ప్రజలు

ఇళయరాజా సంగీత విభావరి అదుర్స్...



పోటీలను ప్రారంభించి చెస్ ఆడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రరాయ్

న్యాయవాదుల క్రీడా పోటీలు ప్రారంభం

క్వారీల మూత

సంక్షోభంలో నిర్మాణ రంగం

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : ఎన్‌టిఆర్ జిల్లా గన్నవరం మండలంలో క్వారీలు మూతపడడం నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పలు గ్రామాల్లో గ్రావెల్ క్వారీలు ఉన్నాయి. గతంలో విమానాశ్రయ అభివద్ధి, జాతీయ రహదారి నిర్మాణం, రైల్వే ట్రాక్ ఏర్పాటు వంటి ప్రధాన ప్రాజెక్టులకు ఇక్కడి క్వారీల నుండే గ్రావెల్ సరఫరా అయ్యేది. అయితే గత 16 నెలలుగా ప్రభుత్వం విచారణ పేరుతో ఈ క్వారీలను మూసివేసింది. నిర్మాణ రంగాన్ని గండికొట్టింది. టిప్పర్, పొక్లయినర్, జెసిబి యజమానులు, డ్రైవర్లు, ఆపరేటర్లు కూడా పనుల్లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా నిర్మాణ కార్మికులు, గహనిర్మాణదారులు, కాంట్రాక్టర్లు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు. టిప్పర్ల యజమానులు ఫైనాన్స్ కిస్తీలు చెల్లించలేక అప్పుల్లో మునిగిపోయారు. అనేక టిప్పర్లను ఫైనాన్సర్లు స్వాధీనం చేసుకున్న పరిస్థితి నెలకొంది. పొక్లయినర్ యజమానులు కూడా ఇటు యంత్రాలను విక్రయించాలంటే కొనేవారు లేక, అటు పని లేక యంత్రాలు రోడ్డు పక్కనే తుప్పు పట్టి దర్శనం ఇస్తున్న పరిస్థితి ఉంది. ఈ యంత్రాలను తిరిగి పనిలో పెట్టాలంటే రిపేర్ ఖర్చులే ఎక్కువగా భరించాల్సి ఉంటుంది. అలాగే డ్రైవర్లు, క్లీనర్లు, ఆపరేటర్లకు ఉపాధి లేక వారి కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గన్నవరం ప్రాంతం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కేంద్రంగా ఉండటంతో ఈ



సమస్య తీవ్రత మరింత పెరిగింది. కాంట్రాక్టర్లు రోడ్లు నిర్మించడానికి కావాల్సిన మట్టి లేకపోవడంతో డ్రైనేజీల నుండి వచ్చే మట్టిని కూడా ఉపయోగించే స్థితికి చేరుకున్నారు. కొత్త ఇళ్లను నిర్మించుకుంటున్న వారు ఇసుక, గ్రావెల్ దొరకక నిర్మాణ పనులు వాయిదా వేసుకుంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నిర్మాణ రంగ కార్మికులు, యంత్ర యజమానులు, కాంట్రాక్టర్లు, గహనిర్మాణ దారులు క్వారీలను తక్షణం తెరవాలని డిమాండ్ చేస్తున్నారు. మట్టి కొరత వల్ల ఆగిన పనులు కొనసాగడానికి ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు.

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అడుగులు

20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలు కావాలని 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ అన్నారు. నగరంలోని కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో శనివారం ఆయన...జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి వైద్య ఆరోగ్యం, అమత్ 1.0, అమత్ 2.0, జల్‌జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్‌లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పురోగతికి అవసరమైన కార్యాచరణపై సూచనలు చేశారు. అనంతరం లంకా దినకర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయన్నారు. జననీ



సమావేశంలో మాట్లాడుతున్న లంకా దినకర్

సురక్షా యోజన ద్వారా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో 1,685 మందికి, పట్టణ ప్రాంతాల్లో 924 మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ క్రమంలో మాతా శిశు మరణాల రేటు తగ్గింపునకు అధికారులకు సూచనలు చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ కార్యక్రమం కింద జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరులో డయాలసిస్ సేవలు అందుతున్నాయని చెప్పారు. ఎ.కొండూరు ప్రాంతంలో డయాలసిస్ సేవల విస్తతికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

వివిధ కార్యక్రమాలపై సమీక్ష

ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు రూ.58 కోట్ల విలువైన వైద్య సేవలు అందాయన్నారు. 108 వాహనాలు 28... 104 వాహనాలు 21... 102 వాహనాలు 20 ద్వారా సేవలందుతున్నాయని చెప్పారు. సిద్ధార్థ వైద్య కళాశాలలో పిఎం స్వాస్థ్య సురక్షా యోజన (పిఎంఎస్ఎస్‌వై) ద్వారా రూ.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ సేవలు, మౌలిక వసతుల అభివద్ధి చేస్తున్నట్లు చెప్పారు. బహుళ అంశాల్లో పరిశోధన విభాగం ద్వారా 17 రకాల ప్రాజెక్టులపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఆడిటోరియం అభివద్ధికి దాదాపు రూ.9 కోట్లు అవసరమవుతుందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపినట్లు పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వ్యయం రూ.500 కోట్ల నుండి రూ.2 వేల కోట్లకు చేరిందన్నారు. విఎంసి పరిధిలో అమత్ 1.0 కింద దాదాపు రూ.100 కోట్లతో చేపట్టిన పనులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. ఈసమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

'విజయ' అభివృద్ధిలో మండవ పాత్ర కీలకం

కుటుంబ సభ్యుల పరామర్శలో ప్రముఖులు

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : విజయ డెయిరీని మండవ జానకిరామయ్య లాభాల బాటలో నడిపించారని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఇటీవల వృద్ధాప్యం కారణంగా తుదిశ్వాస విడిచిన విజయ డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య కుటుంబ సభ్యులను శనివారం పలువురు పరామర్శించారు. ఆయన కుమారుడు వెంకటరత్నంను కలిసి విచారం వ్యక్తం చేశారు. విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎపి రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు కృష్ణాజిల్లా గన్నవరం మండలం అల్లాపురం పంచాయతీ పరిదిలో గల రిషి వాటికలో జానకిరామయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా చలసాని మాట్లాడుతూ జానకిరామయ్య ఎన్నో కష్టనష్టాలను అధిగమించి నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాటలో పయనింపజేశారని కొనియాడారు. ఆయన కుటుంబానికి తమ సంస్థ అండగా ఉంటుందన్నారు. కేశవరావు మాట్లాడుతూ జానకిరామయ్య విజయ డెయిరీ చైర్మన్‌గా బాధ్యత చేపట్టేనాటికి తీవ్ర నష్టాల్లో ఉందని, అలాంటి సంస్థ అభివద్ధికి ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీనిలో భాగంగా యార్లగడ్డ జోయ సహాయంతో జిల్లాలోని వివిధ గ్రామాల్లో మహిళలతో కమిటీలు ఏర్పాటు చేశారని, పాలకేంద్రం అధ్యక్షులుగా మహిళలను నియమించారని గుర్తుచేశారు. 'ప్రతి పాల చుక్కనూ విజయ డెయిరీకి అందించాలి' అనే నినాదంతో ప్రచారం చేయడం ద్వారా పాల సేకరణను పెంచారన్నారు. పశుదాణా, పశు వైద్య సేవలు రైతులకు అందేలా చేశారని పేర్కొన్నారు. హరిబాబు మాట్లాడుతూ అంతరిస్తున్న పాడిపరిశ్రమను నిలబెట్టడంలో విజయ డెయిరీ కీలకంగా వ్యవహరిస్తోందన్నారు.



జానకిరామయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న చలసాని, కేశవరావు, హరిబాబు, మల్లంపల్లి తదితరులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి : సిపిఎం

విజయవాడ : మెడిసిన్, ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఫార్మసీ తదితర కోర్సుల విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.... ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు ప్రభుత్వం చెల్లింకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 60 రోజులు గడిచినా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల వారు ఒత్తిడి చేస్తూ మొత్తం ఫీజు కట్టాలని హుకం జారీ చేస్తున్నారని తెలిపారు. ఫీజు కట్టని విద్యార్థులను రానీయడంలేదని తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరం రెండో క్వార్టర్ నుండి తమకు నిధులు మంజూరు చేయలేదని విద్యా సంస్థల యాజమాన్యాల వారు చెబుతున్నారని పేర్కొన్నారు. తాము విద్యాసంస్థలను సజావుగా నడపాలంటే మొత్తం ఫీజు చెల్లించాల్సిందేనని అంటున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ముందుగానే మొత్తం ఫీజు వసూలు చేస్తున్నారని, దీంతో మిగిలిన విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఒత్తిడిని తీవ్రం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితిలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి, అవమానాలకు గురవుతున్నారని, కుటుంబంలో సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అలా చెల్లించలేక కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను చదువులు మానిపిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రద్దు చేయడం, తగినంతగా ప్రభుత్వ విద్యాసంస్థలు లేకపోవడంతో అనివార్యంగా ప్రైవేటు విద్యాసంస్థలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని డి.వి.కృష్ణ పేర్కొన్నారు.

అద్భుతం 'ధర్మ విజయం'

విజయవాడ : జయశ్రీ కూచిపూడి కళానత్య నిలయం ఆధ్వర్యంలో కూచిపూడి నత్య రూపకం "ధర్మ విజయం" (గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర) శనివారం రాత్రి స్థానిక గాంధీనగర్ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో మహాద్భుతంగా సాగింది. తెలుగు నాట బుద్ధ చరిత్రను కూచిపూడి నత్య శైలిలో రూపకంగా రూపొందించడం ఇదే తొలిసారి అని గురువులు, నిర్వాహకులు, బాధ్యులు ప్రకటించారు.



బుద్ధ వంశం పాలి గ్రంథాన్ని ఆధారంగా చేసుకుని 'ధమ్మపస్సి' తియ్యగూర సీతారామిరెడ్డి అత్యంత సులభ శైలిలో రచించగా.. "కళారత్న" కుమార సూర్యనారాయణ శ్రవణానందదాయక సంగీత దర్శకత్వంలో.. "ఉగాది పురస్కార గ్రహీత" చదలవాడ ఆనంద్ అద్భుత నత్య దర్శకత్వంలో దాదాపు 40 మంది బాలికలు, యువతులు మొత్తం రూపకాన్ని 2.40 గంటలపాటు ఆద్యంతం ఆసక్తి దాయకంగా రక్తిగట్టించారు. రాబోయే ఘట్టాన్ని సూత్రధారి వివరించడం.. సంబంధ ఘట్టాలు వెంటవెంటనే.. అసలేమాత్రం గ్యాప్ ఇవ్వకుండా– అత్యంత ఉత్సుకతతో కొనసాగించిన తీరు ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంది.



ద్వారకా జయలక్ష్మి (గౌతమ బుద్ధుడు), నాగ పద్మ (సూత్రధారి, సిద్ధార్థుడు), జయసాత్విక (ప్రజాపతి గౌతమి, చెన్న), అమతవర్షిణి (యశోధర), సాత్విక (కిసా గౌతమి), భవ్యశ్రీ (బింబిసారుడు) సహా మొత్తం తారాగణం ఆయా పాత్రలకు పూర్తి న్యాయం చేశారని ప్రేక్షకులు పదే పదే హర్షధ్వానాలతో సంతప్తి వ్యక్తం చేశారు. రూపకం విజయవంతంలో ఆహార్యం (శేఖర్), సౌండ్, లైటింగ్ (భాస్కర్, సురేష్) సముచిత పాత్ర పోషించాయి. ఈ సందర్భంగా 'గురు' గంధసిరి కల్పనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మొండెపు ప్రసాద్ (ఐఎఎస్ రిటైర్డ్ అధికారి), ప్రముఖ గాయని సీహెచ్. సుధాశ్రీనివాస్, డా. మొవ్వా శ్రీనివాసరెడ్డి (లయోలా కాలేజీ వైస్ ప్రిన్సిపాల్), ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నత్య కళాశాలకు చెందిన సి. జ్యోతిర్మయి (ప్రిన్సిపాల్), కందుల లక్ష్మీనర్సమ్మ (ఓకల్ లెక్చరర్) తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వాహకుల్ని, తారాగణాన్ని అభినందించారు.

వీధి కుక్కల ఫీడింగ్ ప్రదేశాల గుర్తింపు

ప్రజాశక్తి - విజయవాడ : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని 61 ప్రాంతాల్లో వీధికుక్కల కోసం ఆహారం పెట్టే ప్రదేశాలను గుర్తించి ఫీడింగ్ జోన్లు ఏర్పాటు చేశామని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు దీనిని గమనించి కేవలం కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే వీధి కుక్కలకు ఆహారం పెట్టాలని కోరారు.



ఇప్పటికే అజిత్ సింగ్ నగర్లోని ఆపరేషన్ థియేటర్లలో యాంటీ బర్త్ కంట్రోల్ నిర్వహిస్తూ ప్రత్యేక వాక్సినేషన్ డ్రైవ్లు చేస్తూ వీధి కుక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలపై వీధి కుక్కలు దాడి చేయకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

అంబేద్కర్ స్మృతి చిహ్నాన్ని పరిశీలించిన వైసిపి బృందం

26లోపు నిర్వహణ సరిగా లేకుండా ఆందోళన చేస్తామని హెచ్చరిక

విజయవాడ : నగరంలోని అంబేద్కర్ స్మృతివనం ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతోందని పలువురు వైసిపి నేతలు విమర్శించారు. అంబేద్కర్ న్యాయ స్మతి చిహ్నాన్ని, పార్కు పరిసరాలను శనివారం వైసిపి బృందం పరరిశీలించింది. ఈ సందర్భంగా వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి టిజెఆర్ సుధాకర్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవంలోపు దానిని సుందరీకరించాలని డిమాండ్ చేశారు. స్మతి చిహ్నాన్ని సరిగా నిర్వహించకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిరపచెట్టుకు వంకాయలు, టమాటాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తకెళ్ళపాడు గ్రామంలో ముత్యాల రజిత రమేశ్ మిరపతోటలో మిరపచెట్టుకు వంకాయలు, టమాటాలు కాశాయి. దీంతో గ్రామ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల వారు వచ్చి ఆ చెట్టును చూసి వెళుతున్నారు.



భక్త కనకదాస జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో రచనలు చేసిన ప్రముఖ తత్వవేత్త, సంగీతకారుడు స్వరకర్త భక్త కనకదాస జీవితం నేటి తరానికి ఆదర్శదాయకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ లక్ష్మీశ, 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ హాజరై కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డిఆర్వో ఎం. లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

In the Court of the 3rd Addl. Dist. Judge, Kakinada
C.M.A.S.R. 2263/2025
I.A. 616/2025

Between:
Calvary Temple, Hyderabad, Rep. by its Founder, President: Dr. P.Satish Kumar and Others ***...Petitioners***
AND
The CBCNC, Rep. by its Secretary and Others ***...Respondents***

1) The Convention of the Baptist Churches of the Northern Circars, Rep. by Secretary, Rachuri Mahalakshmi, W/o. Vijaya Samuel babu, 37 yrs, D.No. 8-156, Katuru Road, Vuyyuru Municipality
2) The Trust Association of the Convention of the Baptist Churches, Rep. by Chairman, Rev. Dasari Yacob, S/o. (late) Moses, 59 yrs, Flat No.501, Lingamurthy Central, Vuyyuru Municipality.
3) The Educational Committee of the Baptist Church, Rep. by Convener, Rev. Dasari Yacob, S/o. (late) Moses, 59 yrs, Flat No. 501, Lingamurthy Central, Vuyyuru Municipality.
4) Rachuri Mahalakshmi, W/o. Vijaya Samuel Babu, 36 yrs, D.No. 8-156, Katuru Road, Vuyyuru Municipality.
5) Rev. Dasari Yacob, S/o. (late) Moses, 58 yrs, Flat No.4, Srinivasa Apartments, Katuru Road, Vuyyuru (V), Vuyyuru Municipality.
6) The Correspondent, CBM Junior College for Girls, Muthabathula Ratna Kumar, S/o. Verriyya, 53 yrs, D.No. 9-101, Indrapalem, Kakinada.

Please take notice that the Petitioners has applied for appeal against the decree in I.A. in suit, and the matter was posted for your appearance **on 21-11-2025 at 10 AM** if you fail to appear before the Hon'ble Court the matter will be decide Ex-party.
(By Order of the Court)
PILLI SRINIVAS
N.SANJEEV KUMAR
Advocates, Kakinada
Cell: 9848221965

ఒరిజినల్ పదవ తరగతి మార్కుల జాబితా పోయినది

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, కాటూరు గ్రామ పంచాయితీ, రాజుపేట, డో.నెం.6-57 వాస్తవ్యులైన పంద్రావు సుబ్రమణ్య రాజు గారి కుమారుడు పంద్రావు నాగ దుర్గా ప్రసాద్ రాజు అను నాయొక్క ఒరిజినల్ పదవ తరగతి మార్కుల జాబితా సుమారుగా 7 రోజుల క్రితం మా ఇంటి నుండి నా ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్ నెం.. 1113121200 (పూర్తి చేసిన సంవత్సరం మార్చి 2011, జెమిని ఇంగ్లీషు మీడియం హైస్కూలు, ఉయ్యూరు) తీసుకొని కాటూరు సెంటరు కు వస్తుండగా దారిలో పోయినది. నా ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు నేను దారిలో చాలా మందిని విచారించాను మరియు ఎంతో వెతికాను అయినను దొరకలేదు. ఎవరికైను దొరికినయెడల ఈ దిగువ ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

పంద్రావు నాగ దుర్గా ప్రసాద్ రాజు
9393062222

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో గల శివాలయం రోడ్డు, లింగమూర్తి అపార్ట్‌మెంట్, కరూర్‌వైశ్య బ్యాంకు బిల్డింగ్, 2వ లిఫ్ట్, 3వ ఫ్లోర్, ప్లాట్‌నెం. 203, వాస్తవ్యులైన ఆరేపల్లి కమల్‌కాంత్, S/o నాగరజనికాంత్ అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు, ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్, నా ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ పోయినవి. ది. 05-11-2025వ తేదిన జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి మెయిన్ సెంటర్‌కు పై తెలిపిన వాటిని తీసుకెళు తుండగా దారిలో పోయినవి. నా పాస్‌పోర్టు నెంబర్ : **R4563125,** 10వ తరగతి సర్టిఫికెట్ నెం. 1513123145, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ నెం. 1705232121. ఈ సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికిన యెడల నా సెల్ నెం. 9908014156కు తెలుపగలరు.

ఇట్లు
ఆరేపల్లి కమల్‌కాంత్, ఉయ్యూరు

మహారాజశ్రీ అవననిగడ్డ సీనియర్ సివిల్ జడ్జ్‌వారి (సీనియర్ డివిజన్) కోర్టులో
I.A 528/2023 IN O.S 59/2018

బిట్వీన్ :-
బోలపాటి కిరణ్ కుమార్ S/o లేటు కృపారావు గంగిరెడ్డులదిబ్బ, గుణదల, విజయవాడ
..పిటిషనర్/వాది
అండ్
గుంటుపల్లి శీతారామయ్య (డెడ్) వగైరా
R6:తూమాటి శేషారత్నం w/o కామేశ్వరరావు D.No: 3/160, 2ఎ సత్యనారాయణపురం మచీలిపట్నం రూరల్ మండలం
R7: జాస్తి ఝాన్సీలక్ష్మి w/o రామారావు D.No: 1/85 పెరిశెపల్లి, పామర్రు మండలం.
....Respendents R6,R7/**ప్రతివాదులు**

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులపై పోసెస్సరీ అగ్రిమెంటును బట్టిపై కోర్టులో దావా దాఖలు చేయగా సదరు దావాలో 1వ ప్రతివాది చనిపోయినందున సదరు వారసులుగా R6,R7లకు L,Rs నోటీసు నిమిత్తం ది.12-11-2025కి వాయిదా అయి ఉన్నది. కావున సదరు రెస్పాంటెంట్స్ R6,R7 పై కోర్టువారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలయపరచుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 12-11-2025

వల్లభనేని రామారావు, బి.కాం., ఎల్ఎల్.బి.,
దామెర్ల శివనాగరాజు
పిటిషనర్ /వాది తరుపు అడ్వకేట్స్

NOTICE
Before The Hon'ble District Consumer Disputes Redressal Commission at Guntur
C.C. No. 148 / 2025

Between :
K. Sujatha ...Complainant
AND
Ramakrishna Housing Pvt Ltd,Rep.by it's Director K.P.V. Anjani Kumarand Others ...Opposite Parties
To,
Opp.No-3: Aditya Townships Private Limited, Represented by Sri K.P.V. Anjani Kumar, 5/o. K. Narayana Rao, Corporate office at D.No.33-18-3, Chalasani Venkata Krishnaiah Street, Suryaropet, Vijayawada, Krishna District, Andhra Pradesh, PIN-520 002.
Opp.No-4: Prithvi Villas Private Limited, Represented by Sri K.P.V. Anjani Kumar, S/o. K. Narayana Rao, Registered office at D.No.20-3/2-26, 2nd Lane, Ayodhya Nagar, Vijayawada, Krishna District, Andhra Pradesh PIN- 520 003.

పై నెంబరు C.Cలో 3&4వ ఆఫోజిట్ పార్టీలు అయిన మీకు గౌరవజిల్లా వినియోగదారుల కమీషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసు కొనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కమీషన్ వారు మీకు నోటీసును Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:**25-11-2025**న **ఉ.గం.10-30ని.**లకు పైన తెలిపిన శ్రీయుత గుంటూరు జిల్లా వినియోగదారుల కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపరచడమైనది.
(శ్రీయుత జిల్లా వినియోగదారుల కమీషన్ వారి అనుమతితో)
వాయిదా తేది:25-11-2025

కె.హరనాథరాజు, కంప్లైనెంటు తరపు అడ్వకేట్,
ప్లాటు నెం.310, రచన అపార్టుమెంటు, కొలనుకొండ,
తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522502,సెల్:9490251523

NOTICE
Before The Hon'ble District Consumer Disputes Redressal Commission at Guntur
C.C. No. 147 / 2025

Between :
K.S.Ravindra Kumar. ...Complainant
AND
Ramakrishna Housing Pvt Ltd,Rep.by it's Director K.P.V.Anjani Kumarand Others ...Opposite Parties
To,
Opp.No-3: Aditya Townships Private Limited, Represented by Sri K.P.V. Anjani Kumar, S/o. K. Narayana Rao, Corporate office at D.No.33-18-3, Chalasani Venkata Krishnaiah Street, Suryaropet, Vijayawada, Krishna District, Andhra Pradesh, PIN-520 002.
Opp.No-4: Prithvi Villas Private Limited, Represented by Sri K.P.V. Anjani Kumar, S/o. K. Narayana Rao, Registered office at D.No.20-3/2-26, 2nd Lane, Ayodhya Nagar, Vijayawada, Krishna District, Andhra Pradesh, PIN -520 003.

పై నెంబరు C.C లో 3 & 4వ ఆఫోజిట్ పార్టీలు అయిన మీకు గౌరవ జిల్లా వినియోగదారుల కమీషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున గౌరవ కమీషన్‌వారు మీకు నోటీసును Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:25-11-2025**న **ఉ.గం. 10-30ని.**లకు పైన తెలిపిన శ్రీయుత గుంటూరు జిల్లా వినియోగదారుల కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియ పరచడమైనది.
(శ్రీయుత జిల్లా వినియోగదారుల కమీషన్ వారి అనుమతితో)
వాయిదా తేది:25-11-2025

కె.హరనాథరాజు, కంప్లైనెంటు తరపు అడ్వకేట్,
ప్లాటు నెం.310, రచన అపార్టుమెంటు, కొలనుకొండ,
తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522502,సెల్:9490251523

డాక్యుమెంట్స్ పోయినది.

శ్రీమతి జగన్నాధపు పుల్లమ్మ W/o. (లేటు) వెంకయ్య గారి జగ్గయ్యపేట పట్టణము లోని, వైవై. కాలనీ, సర్వేనెంబరు 322, వార్డు నెంబరు 6, డోర్ నెంబరు. 6-426/1 మరియు దస్తావేజు నెంబరు 4349/2006 తో రిజిష్టర్డు అయిన దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంట్స్ జగ్గయ్యపేట బస్టాండ్ నందు పోయినవి.ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నంబర్ కు తెలిపి అందించగలరు. తగిన బహుమతి ఇప్పించబడును.

సెల్ : 94413 63476

BEFORE THE HON□BLE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
M.P.No. 208/2025 IN S.R No.322/2025

Between :
Suravarapu Usharani W/o Sankara Rao, Hindu, Aged about 54 Years, Housewife, Residing at D.No.2-83, A.Sitamapuram Hemlet, Telaprolu Village, Bapulapadu Mandalam, Krishna Dist.
....Petitioner/Appellant.
And
1. The Deputy Registrar of Co-operative Societies, Gudivada, Krishna Distriict.
2. The Secretary, Atukuru PACS Ltd, Atukuru Post, Unguturu Mandal, Krishna Dist.
3. The Asst. Registrar, Gudivada, Sub-DIvision and Enquiry Officer, Atukuru PACS,Atukuru VIllage,Unguturu Mandal, Krishna District,
4. The Sale Officer, Atukuru PACS Ltd., Atukuru Post, Unguturu Mandal, Krishan District.
5. Suravarapu Sankara Rao, Ex CEO Atukuru Primary Agriculture Cooperative Credit Society, Unguturu, Krishna District. ...Respondents

Whereas the 5th Respondent Suravarapu Sankarao is interentionally evading service of summons repeatedly, hence hereby noticed that the case posted to 04-12-2025 for the appearance of the R-5 and you must attend before this Hon□ble Tribunal at 10:30 a.m personally or through Advocate to file the objections and counter elsewhere the matter will be heard and determine exparty...
As per the orders ot the Hon□ble Tribunal.

T.V.Dasaradha Ramesh,
Advocate, Payakapuram,
Vijayawada-15,
Cell: 9966096999.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెంబరు: 3/2022 ఇన్ ఓ.ఎస్.నెం.193/2017 (గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు దాఖలా)

బిట్వీన్ :
కొంకిటాల వెంకట ఆంజనేయ ప్రసాద్, తండ్రి : నరశింహారావు, నివాసం : 6/143, పెదవీధి, గుడివాడ పట్టణం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా. ...డి.హెచ్.ఆర్
మరియు
అరిగే క్రాంతి కుమార్, తండ్రి వెంకటేశ్వరరావు, కామాక్షి సామిల్, పుట్రేల గ్రామము, విస్సన్నపేట, ఎన్.టి.ఆర్. జిల్లా, (గతములో కృష్ణాజిల్లా) ...జె.డి.ఆర్

ఎన్.టి.ఆర్ జిల్లా (గతములో కృష్ణా జిల్లా), విస్సన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విస్సన్నపేట మండలం, పుట్రేల గ్రామంలో ఆర్.ఎస్. నెంబరు : 640/7లో య.0-20 3/4 సెంట్లు నందు 1/2వ వంతు అవిభాజ్యపు హక్కుతో పై తెలిపిన జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి, యీ డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు :
తూర్పు : అరిగే శ్రీనివాసరావు గారి ఆస్థి.
దక్షిణం : రోడ్డు
పడమర : రామస్వామాచార్యులు గారి ఆస్థి
ఉత్తరం : కొర్రా భాస్కరరావు గారి ఆస్థి
డి.హెచ్.ఆర్. విలువ : 2,00,000/-
అమీనా విలువ : 3,00,000/-లు

పైన తెలిపిన ఆస్థిని శ్రీకోర్టు వారు ది.22-12-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు బహిరంగ వేలము వేయుదురు. కావలసిన వారు పాడుకొనవచ్చును.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

పల్లగాని రాంబాబు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
నూజివీడు.



ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని ప్రముఖ గ్రేస్ వైద్యశాల సౌజన్యంతో సిబ్బంది ఆటో డ్రైవర్లకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక ఆర్టిసి బస్ స్టేషన్ సమీపంలోని రేపల్లె పాయింట్ ఆటో కార్మికులు 50 మందికి పసుపులేటి కష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి మహేష్, కష్ణాజిల్లా ఆటో వర్కర్స్ ఆటో యూనియన్ గౌరవ మాజీ అధ్యక్షులు వెనిగళ్ళ వసంతరావు, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, ఆటో యూనియన్ నాయకులు రావుల దావీద్ తదితరులు పాల్గొని దుస్తులు పంపిణీ చేశారు.

మంత్రి నాదెండ్లను కలిసిన నరేష్

ప్రజాశక్తి-పామర్రు : నియోజక వర్గం లోని వివిధ గ్రామాలలో జరగవలసిన అభివద్ధి పనులపై సహకరించాలని కోరుతూ వాటిపై చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి ని కలిసినట్లు పామర్రు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తెలిపారు. ఈ మేరకు తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంత్రి నాదెండ్లను కలిసినట్లు నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపా గంగాధర్ పాల్గొన్నారు.

ఎంవి కృష్ణారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి మాజీ మంత్రి, మండలి వెంకటకష్ణారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మోపిదేవి మండల సహకార సంఘాల అధ్యక్షులు ఘన నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అవనిగడ్డ రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివిసీమలో వరి సాగు విస్తరణ గణనీయంగా పెరిగేందుకు వెంకట కృష్ణారావు చేసిన కషి చిరస్మరణీయమన్నారు. పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు, పుషడుపు రత్న గోపాల్, సీతారాంప్రసాద్, కోసూరు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-కంకిపాడు : రష్యన్ విప్లవ దినోత్సవ సందర్భంగా కంకిపాడులోని మండేపూడి నాగభూషణ్ రెడ్డి శ్రామిక భవనంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ రష్యన్ విప్లవం స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలకి మతోన్మాద ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజల తరపున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాలు ఆన్‌లైన్ చేయాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉపాధ్యాయుల భవిష్యనిధి ఖాతాలను ఆన్లైన్ చేయాలని, ఎంతో కాలం నుంచి నిలిపివేసిన పిఎఫ్ స్లిప్స్ ఉపాధ్యాయులకు జారీచేయాలని యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.కన్నమ నాయుడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల నిమిత్తం పిల్లల పెళ్లిళ్లు, చదువు,గహ నిర్మాణము, హాస్పిటల్ ఖర్చులు తదితర అవసరాల నిమిత్తం లోను పెట్టుకొను సందర్భంలో వారి ఖాతాలలో ఎంత అమౌంట్ ఉందో తెలుసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గతంలో పి ఎఫ్ స్లిప్స్ జారీ చేయటం వలన వారి ఓపెనింగ్ బ్యాలెన్స్,క్లోజింగ్ బ్యాలెన్స్ తెలిసేదని, కానీ నేడు పిఎఫ్ స్లిప్స్ జారీ చేయడం నిలిపి వేయడం వల్ల ఆ సౌలభ్యం కోల్పోయామన్నారు. ఆన్లైన్ చేసి పిఎఫ్ స్లిప్స్ జారీ చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం డి షౌకత్ హుస్సేన్, బి కనకారావులతో పాటు జిల్లా కార్యదర్శులు సిహెచ్ రాజా శ్రీధర్, కె రంగనాథ్, ఆడిట్ కమిటీ సభ్యులు జె ప్రసాదరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహీద్, పాపయ్య, సిహెచ్ శివరామకష్ణ, శివకుమార్, సిహెచ్ శ్రీనివాసరావు, ఫణి కిరణ్, సిహెచ్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

దాళ్వాసాగుకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో దాళ్వా వరి సాగుకు అనుమతి ఇవ్వాలని, ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో పెడన ఎంఎల్ఎ కాగిత కృష్ణప్రసాద్‌కు నాయకులు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంటుమిల్లి ప్రాంతం సముద్ర తీర ప్రాంతం అవటం వలన బంటుమిల్లి, కృత్తివెన్ను కాలవ పరిధిలోని అనుబంధ కాలువలకు గత ఐదు సంవత్సరాలు నుండి దాళ్వా లేకపోవడం వలన ఉప్పు శాతం అధికంగా పెరిగిందన్నారు.పంటలు దిగుబడి రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బంటుమిల్లి మెయిన్ కాల్వకు పరిధిలో దాళ్వా పంట వరిసాగుకు అనుమతి ఇచ్చే విధంగా చూడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌర్శెట్టి నాగేశ్వరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం నాయకులు లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్ధన్ రావు తదితర రైతులు పాల్గొన్నారు.

అలాగే ముల్లపర్రు రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గతంలో మాదిరిగానే మలపర్రు ఆర్‌బికే కేంద్రం వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్‌ను కోరారు. మాజీ సర్పంచ్ గౌరిశెట్టి నాగేశ్వరావు జి ఎస్ ఎస్ దినేష్ బాబు, గౌరిశెట్టి నారాయణరావు, చిగురుశెట్టి వెంకట కృష్ణారావు, గౌరిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు



చెక్కును అందిస్తున్న సూపరిండెంట్ శ్రీనివాసరావు

తపాలా జీవిత బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని పసుమర్రు గ్రామానికి చెందిన ప్రభుదాసు అనారోగ్యంతో మరణించగా తపాలా జీవిత బీమా పాలసీ 3,41,883 రూపాయల నగదు చెక్కును ఆయన తల్లి సామ్రాజ్యంకు తపాల సిబ్బంది అందించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కె. ఏడుకొండలు మరణించగా ఆయన భార్య కె.రత్నకుమారికి 43,828 రూపాయల బీమా నగదు చెక్కును పోస్టల్ సూపరిండెంట్ బి.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి అందించారు.

ప్రజాశక్తి-గూడూరు : ఇటీవల జరిగిన ప్రమాదంలో మల్లవోలు గ్రామానికి చెందిన విన్నకోట సాంబశివరావు మరణించారు. ఆయన తీసుకున్న జీవన్ పాలసీకు సంబంధించిన క్లెయిమ్ మొత్తం రూ. 5,42,338ను ఆయన కుమారుడు పవన్ కళ్యాణ్‌కి శనివారం మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్, ముంగర వీరబాబు, మల్లవోలు పోస్టుమాస్టర్ నాగమయ్య, మల్లవోలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు గ్రామానికి చెందిన నెక్కలపూడి బాంధవిక, నిహారిక రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు అందించారు. గ్రామానికి చెందిన ప్రముఖులు నెక్కలపూడి రామ్మోహన్ కుమారుడు కిషోర్ కుమార్తెలిద్దరూ జిల్లాస్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం పట్ల నియోజకవర్గ స్థాయి ప్రముఖ నాయకులు అభినందించారు. ఈనెల 5వ తేదీన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు తెలిపారు.

ప్రజాశక్తి-మోపిదేవి : గూడూరు మండల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలలో మోపిదేవికి చెందిన పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయఢంక మోగించారు. జూనియర్స్ విభాగంలో బేస్ బాల్‌లో కొక్కిలిగడ్డ తేజశ్రీ, బేస్‌బాల్ సీనియర్స్ విభాగంలో పెదపూడి ప్రైజీ, సీనియర్స్ విభాగంలో లంకేమోక్షదా యనిలు, అలాగే నలిగిడి దుర్గలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం జయంతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పలువురు అభినందించారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు, స్కిల్ కాంపిటేషన్ పోటీల్లో ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గూడూరులో జరిగిన అండర్-14 బాలుర కబడ్డీ జిల్లా జట్టు ఎం పిక పోటీల్లో 9వ తరగతి విద్యార్థి పప్పుల లక్ష్మీహేమంత్ అత్యంత నైపుణ్యం ప్రదర్శించి మచిలీపట్నంలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లాజట్టుకు ఎంపిక య్యాడు. అదేవిదంగా మచిలీపట్నంలో జరిగిన స్కిల్ కాంపిటేషన్లో పాఠశాల 10వ తరగతి విద్యార్థులు పాలపర్తి వంశీకష్ణ, సయ్యద్ అజీమ్ విశేష ప్రతిభ కనపరచి రాష స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను, వీరికి శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ బాలస్వామి, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.



ఎంపికైన మోపిదేవి విద్యార్థినులు...



ఎంపికైన ఉయ్యూరు విద్యార్థులు...



ఎంపికైన తోట్లవల్లూరు విద్యార్థినులు..

వంటకాలువలో గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం చినయాదర గ్రామంలోని పంట కాలువలో శుక్రవారం గల్లంతైన మతదేహాన్ని పోలీసులు ఎట్టకేలకు గుర్తించారు. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చినయాదర గ్రామానికి చెందిన రాసంశెట్టి సుధాకర్ (24) తన స్నేహితులతో కలిసి ఇటీవల అయ్యప్ప మాల ధరించాడు. ప్రతిరోజులానే శుక్రవారం సాయంత్రం పీఠం వద్ద పూజ చేసుకునే కార్యక్రమంలో భాగంగా పంట కాలువలో స్నానం ఆచరించేందుకు తోటి అయ్యప్పలతో కలిసి వెళ్ళాడు. అయ్యప్పలంతా స్నానం ఆచరించి పూజ నిమిత్తం పీఠం వద్దకు చేరుకున్నారు. పూజా కార్యక్రమం ప్రారంభంలో సుధాకర్ లేకపోవడాన్ని గమనించిన తోటి అయ్యప్పలు అనుమానంతో హుటాహుటిన వంటకాలువ వద్దకు వెళ్లగా పంట కాలువ గట్టుపై సుధాకర్ ద్విచక్ర వాహనం ఉండడంతో పాటు అతని దుస్తులు గట్టుపైన కనిపించాయి. దీంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు కాలువ వద్దకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులకూ సమాచారం అందించారు.అయితే చిన్నయాదర గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలోనీ కొత్త వాడపాలెం 9/8 కాలువ వద్ద రెస్క్యూ టీం సిబ్బంది సుధాకర్ మతదేహాన్ని గుర్తించారు. మతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. బందరు తాలూకా ఎస్సై కె నాగరాజు కేసు నమోదు చేశారు.



విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-కోడూరు : వ్యవసాయ కూలి పనులకు వెళ్లి విగత జీవిగా మారి యువకుడు మృతిచెందిన సంఘటన కోడూరు మండలం గొల్లపాలెం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఓలేటి ఇంద్ర బాబు (27) ఇతర వ్యవసాయ కార్మికులతో కలిపి ఇటీవల చిత్తూరు జిల్లా రేణిగుంట వ్యవసాయ కూలీ పనులకు వెళ్లారు. శుక్రవారం వ్యవసాయ పనులు చేస్తున్న నేపథ్యంలో కరెంటు షాక్ గురై అక్కడికక్కడే ఇంద్ర బాబు మృతి చెందాడు. ఇంద్రబాబు ఆకస్మిక మృతితో గొల్లపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. శనివారం స్వగ్రామానికి మతదేహాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.



ఇంద్ర బాబు (ఫైల్)

మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం తెన్నేరు గ్రామానికి చెందిన ఓ వివాహిత కుటుంబ కలహాల నేప ధ్యంలో ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఓ ప్రైవేట్ కళాశాలలో స్వీపర్‌గా పనిచేస్తున్న ఆమె కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురై ఉప్పులూరు గ్రామంలోని రైవస్ కాలువ వంతెన పైనుంచి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న గన్నవరం- కంకిపాడు ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాసరావు వెంటనే కాలువలో దూకి ఆమెను రక్షించారు. సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-నాగాయలంక : మండల పరిధిలో గల బ్రహ్మనందపురంలో పేకాట ఆడుతున్న సమాచారం తో నాగాయలంక సబ్ ఇన్స్పెక్టర్ కే రాజేష్ వారి సిబ్బంది పేకాట స్థావరంపై మెరుపు దాడి చేశారు. పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని 1340 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు నాగాయలంక ఎస్సై కే రాజేష్ తెలియజేశారు.

రేడియోగ్రాఫర్‌కు సత్కారం

ప్రజాశక్తి-పామర్రు : అంతర్జాతీయ రేడియోగ్రాఫర్ డే సందర్భంగా పామర్రు సామజిక ఆరోగ్య కేంద్రంలో రేడియోగ్రాఫర్ టి.రామకృష్ణకి ఘంటసాల-ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కాటూరు వెంకట మురళీకృష్ణ సత్కారం చేసారు. డాక్టర్ నీలిమ, ల్యాబ్ టెక్నీషియన్ ఫరీద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

పరిశోధనలతో బోధనకు పదును

ప్రొఫెసర్ చావలి మూర్తి



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రోజువారీ బోధనతో పాటు అధ్యాపకులు పరిశోధనలపై దృష్టి సారించాలని, అందువల్ల బోధన నైపుణ్యాలు, నాణ్యత మరింత పెరుగుతాయని పూణేకు చెందిన ఎంఐటి వరల్డ్ పీస్ యూనివర్శిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డీన్ ప్రొఫెసర్ చావలి మూర్తి అన్నారు. కె.బి.ఎన్. కళాశాల ఇంటర్నల్ క్వాలిటీ ఎసెస్మెంట్ సెల్‌బీ రీసెర్చ్ సెల్ సంయుక్త నిర్వహణలో శనివారం కళాశాల అధ్యాపకులకు "ఫండింగ్ ఏజెన్సీలకు ప్రాజెక్ట్ ప్రతిపాదనలు రచన" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జరిగింది. ప్రధాన వక్తగా పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ పరిశోధనకు తగిన అంశాన్ని ఎంచుకోవటంతో పాటు ఫండింగ్ అవకాశాలను గుర్తించడం కీలకమన్నారు. పరిశోధనకు తగిన ప్రతిపాదన రాయటమే పరిశోధన నాణ్యత నిర్ణయిస్తుందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవటంతో పాటు నైతిక విలువలను పరిశోధకులు తప్పకుండా పాటించాలన్నారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం కూడా పరిశోధనకు పెద్దపీట వేసిందని, అధ్యాపకులంతా బోధనతో పాటు పరిశోధనలు తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి మాట్లాడుతూ ఫండింగ్ ప్రాజెక్ట్స్ మీద అధ్యాపకులు దష్టి కేంద్రీకరిచాలని సూచించారు. ఐక్యుఎసి కోర్డినేటర్ షమీమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం, నగదు చోరీ

ప్రజాశక్తి-వీరులపాడు : గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ.20 లక్షల విలువైన బంగారు ఆబరణాలు, నగదు చోరీ చేసిన సంఘటన వీరులపాడు మండలం జయంతి గ్రామంలో శనివారం చోటచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జయంతి గ్రామంలోని ట్యాంక్ బజార్ ప్రాంతంలో నివాసముండే రావుల అయ్యప్పరెడ్డి శనివారం ఉదయం పొలం పనులకు వెళ్లగా, ఆయన భార్య సంధ్యరాణి గుంటూరు జిల్లా నలజేర్ల వద్ద బంధువుల గృహప్రవేశం కార్యక్రమానికి వెళ్లారు. అయ్యప్ప రెడ్డి ఇంటి తలుపు తాళాలు తీసి ఉన్నట్లు పక్కన ఉన్న శేషారెడ్డి గమనించి సంధ్యారాణికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ విషయాన్ని ఆమె తన భర్తకు తెలియజేశారు. అయ్యప్ప రెడ్డి ఇంటికి చేరుకుని చూడగా తలుపులు, బీరువా తాళాలు పగిలి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో దాచిన 164 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి, రూ.40 వేల నగదు అపహరణకు గురైనట్లు అయ్యప్ప రెడ్డి తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. ట్రైనీ ఎస్ఐ కె. కిరణ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సాని ఇండియా నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ ఎక్స్కవేటర్ తయారీ సంస్థ అయిన సాని ఇండియా తన ఆంధ్రప్రదేశ్ అధికారిక డీలర్ మధుర ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి విజయవాడ ఆటోనగర్‌లో కొత్త 3 ఎస్ (సేల్స్, సర్వీస్, స్పేర్స్) బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా శశాంక్ పాండే, బిజినెస్ హెడ్ మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్‌లో మా 3 ఎస్ సెంటర్లను విస్తరించడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. కస్టమర్లకు అత్యాధునిక యంత్రాలను అందించడమే కాకుండా, సమయానుకూలమైన సేవా మద్దతు ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రీజినల్ మేనేజర్ రుద్రి శ్రీకాంత్ ఈ కొత్త బ్రాంచ్ ద్వారా తాము సేవా నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేస్తూ, కస్టమర్లకు దీర్ఘకాల సంతృప్తి అందించాలనుకుంటున్నామని తెలిపారు. మధుర ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ సాని ఇండియా మద్దతుతో తమ కార్యకలాపాలను విస్తరించామని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదిత్య సోమ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ మార్కెట్ షేర్‌ను పెంచి, దేశంలో నంబర్ 1 ఎక్స్కవేటర్ బ్రాండ్‌గా నిలవాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. సేల్స్, సర్వీస్ సంబంధిత ప్రశ్నల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800 209 3337ను సంప్రదించవచ్చని తెలిపారు



తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- **సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు**



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 49వ డివిజన్ టైలర్ పేట మసీద్ ఎదురు కొండ ప్రాంతంలో గత మూడు రోజులుగా మంచినీరు సరఫరాలో సమస్యలు తలెత్తిన నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఫిర్యాదు మేరకు ఈ ప్రాంతంలో శనివారం సిపిఎం బృందం పర్యటించిందని తెలిపారు. స్థానిక ప్రజలకు తాగు నీరు మూడు రోజులుగా రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొండ దిగువున ఉన్న రోడ్డు దగ్గరకు వంద మెట్లు దిగి మంచి నీటి తీసుకొని మరల కొండమెట్లు ఎక్కి రావలసి వస్తుందన్నారు. కొండ ప్రాంతంలో విద్యుత్ వైర్లు తెగిపడే విధంగా ఉన్నాయని, వాటిని బాగు చేయించాలని కోరారు. శానిటేషన్ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో సిపిఎం డివిజన్ కార్యదర్శి జి బాలదుర్గారావు, స్థానిక నాయకులు ఎస్.కె సంధాని తదితరులు పాల్గొన్నారు.



దుర్గగుడి అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడలోని ప్రకాశ్ ఆర్ట్స్ అధినేత సి.డి.వి. సుబ్బారావు కుటుంబం ఆలయ అభివృద్ధి ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించింది. ఈ సందర్భంగా సి.డి.వి. సుబ్బారావు, ఆయన సతీమణి పుష్పలత, కుమారుడు వెంకట సత్య ప్రకాష్, కుమార్తె మణి లక్ష్మి రిషిత, తల్లి రామమణి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆలయ అభివద్ధిలో భాగస్వామ్యం కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆలయ అభివద్ధికి సహకరించిన దాతలను ట్రస్టు చైర్మన్ బొర్రా రాధాకష్ణ (గాంధీ) అభినందించి, ఆలయ ఈవో శీనా నాయక్ అభినందించారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనం, పంచ హారతులు, వేద ఆశీర్వచనం ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని వారికి అందచేయడం జరిగింది.

విజయవంతంగా 'ఆర్టోరియా 2025' ఎగ్జిబిషన్




ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కెఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ తమ బిఎస్‌సి యానిమేషన్ అండ్ గేమింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన రెండు రోజుల ఆర్ట్ అండ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్ "ఆర్టోరియా 2025ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పరిశ్రమ నిపుణులైన గ్రీన్ గోల్డ్ యానిమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వినయ్ తివారి (లీడ్ –ఎన్విరాన్‌మెంట్ అసెట్స్), తీర్థదీప్ ఘోష్ (క్రియేటివ్ డైరెక్టర్) హాజరయ్యారు. వారు విద్యార్థులతో మమేకమై, వారి సృజనాత్మకతను ప్రశంసించడంతో పాటు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కెఎల్ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ ఇంజి కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ.. ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తాయని, కొత్త ఆలోచనలను రేకెత్తిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డీన్ డాక్టర్ ఆనంద్ బేతాపూడి, అధ్యాపక బందం సమన్వయంతో నిర్వహించారు. కేఎల్‌హెచ్ జీబీఎస్ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు, విద్యార్థులు జ్ఞానం, సజనాత్మకత, వాస్తవ అనుభవాల మధ్య అనుసంధానం కలిగించే సమగ్ర విద్యా వాతావరణాన్ని అనుభవించేందుకు ఇది దోహదపడుతోందన్నారు.



కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గాంధీ సెంటర్‌లో శనివారం నియోజకవర్గ వైసిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు పాల్గొని సంతకాల సేకరణను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్, మండల అధ్యక్షుడు మంచాల చంద్రశేఖర్, ఎస్‌సి సెల్ నియోజకవర్గ నాయకులు వెలగలేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారు అలంకరణ



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో కార్తీక బహుళ తదియ నాడు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం పునఃప్రతిష్టాపనకు గుర్తుగా శనివారం లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారిని అలంక రించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

నో హెల్మెట్.. నో ఎంట్రీపై అవగాహన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో శనివారం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో నో హెల్మెట్.. నో ఎంట్రీపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు ప్రాణాలు దక్కించు కోవాలంటే హెల్మెట్ వాడాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎంపి శివనాథ్‌ను కలిసిన సినీ నిర్మాత అశ్వినీదత్



ప్రజాశక్తి-విజయవాడ : వైజయంతీ మూవీస్ అధినేత, ప్రముఖ నిర్మాత చలసాని అశ్వినీదత్ శనివారం ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌కి వచ్చిన నిర్మాత సి.అశ్వినీదత్‌కు ఎంపి కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. కేశినేని శివనాథ్ ఛాంబర్‌లో ఉన్న టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్నలను అశ్వినీదత్ కలిసి మాట్లాడారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని అశ్వినీదత్ అభినందించారు. ఏసీఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ రంగం అభివృద్ధి కోసం కేశినేనిఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : రోడ్డు ప్రమాదాల నియంత్రణపై వాహన డ్రైవర్లకు పోలీసులు శనివారం అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి (2 నుండి 5 గంటల వ్యవధిలో) మాచవరం మహానాడు రోడ్డు, సత్యనారాయణ పురం శారదా కళాశాల, భవానిపురం గొల్లపూడి హైవే, తిరువూరు హైవే, జి.కొండూరు హైవే సమీపంలో పోలీసు అధికారులు 'స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ముఖ్య ప్రదేశాలలో వాహన తనిఖీలు చేశారు. రాత్రి సమయాలలో ప్రధాన రహదారులపై ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాలా వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు అన్నారు.

కనుల పండువగా యేసుక్రీస్తు జయంతి జూబిలీ వేడుకలు



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగుగడ్డపై యేసుక్రీస్తు జయంతి 2025 జూబిలీ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్ర, తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాలలో కతోలిక శ్రీసభ ఇక నుండి నూతన ఒరవడి దిశగా అడుగులు వేస్తూ విరాజిల్లుతోందని విశాఖపట్నం అగ్రపీఠాధిపతులు (ఆర్చి బిషప్) ఉడుమల బాల స్పష్టం చేశారు. ఆంధ్ర లయోలా కళాశాల ఫాదర్ దేవయ్య ఆడిటోరియంలో శనివారం ఆర్చి బిషప్ ఉడుమల బాల, విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ మువ్వల ప్రసాద్, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బిషప్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి యేసుక్రీస్తు జయంతి 2025 వేడుకలను ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్చి బిషప్ ఉడుమల బాల మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు క్రీస్తు జూబిలీ వేడుకలు మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం, జూబిలీ వేడుకల కన్వీనర్ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు మాట్లాడుతూ నిరాశ, నిస్పృహతో కొట్టు మిట్టాడుతున్న యువతీ యువకులకు ఈ వేడుకలు స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పారు. జూబిలీ వేడుకల కార్యక్రమాన్ని మోన్సిన్యోర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, ఆద్యంతం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదల పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ఫాదర్ వల్లె జోజిబాబు, ఎడ్యుకేషనల్ డస్క్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, పోక్రెయిటర్ ఫాదర్ కిరణ్, ఎస్ఎస్సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్రాజు, పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఎ వంశీ

సురేంద్రబాబుకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు : విలువలకు ప్రాధాన్యతనిచ్చే పారిశ్రామి కవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం పారిశ్రామిక రంగానికి తీర్చలేని లోటు అని పలువురు ప్రజాప్రతినిదులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గన్నవరంలో జరిగిన సురేంద్రబాబు సంస్మరణ సభకు హాజరైన పలువురు ఎమ్మెల్యేలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యుటీ స్పీకర్ రఘురామకష్ణంరాజు, గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యే లు బోడె ప్రసాద్, కామినేని శ్రీనివాస్, గన్నవరం మాజీ శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ తదితరులు సురేంద్రబాబు చిత్రపటానికి నివాళులు అర్పించారు.

చెక్కు అందజేత

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఘంటా వెంకట లక్ష్మీ ప్రమాదవశాత్తు మృతిచెందడంతో టిడిపి బీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును శనివారం ఆమె నివాసంలో కుమారుడు నవీన్ కు అందజేశారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు ఈ చెక్కును అందజేశారు. మోపిదేవి మండలం టిడిపి అధ్యక్షుడు నడకుదిటి జనార్దన రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు నాదెళ్ల శరత్ చంద్రబాబు, బళ్ల ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల రాజేష్ పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి నాగఛాయాదేవి పుట్టినరోజు వేడుకలు శనివారం ఆమె స్వగహంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఇన్చార్జి, ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ముందుగా ఛాయాదేవి వేణు దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు గడ్డం రాజు, జనసైనికులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మొవ్వ: మొవ్వ మండలం కూచిపూడిలో భద్రావతీ సమేత శ్రీ భావనాఋషి స్వామివారి దేవాలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. కృష్ణాజిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు కొండవీటి అమర బాలేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వెంకట రమణ విజయలక్ష్మిలి దంపతులచే శనివారం ఉదయం భూమిపూజ నిర్వహించారు.

నున్న పిఎసిఎస్‌కు రూ.2.14 కోట్ల రికార్డు లాభం

- **రేపు సభ్యులకు రూ.39.46 లక్షల డివిడెండ్ పంపిణీ**



ప్రజాశక్తి-విజయవాడరూరల్ : ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గ్రామీణ మండలం నున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.14 కోట్ల రికార్డు లాభాన్ని సాధించింది. ఇది దాని శతాబ్దపు చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. వాణిజ్య బ్యాంకులతో సమానంగా పనిచేస్తున్న నున్న పిఎసిఎస్... 2022-23లో నమోదైన రూ.1.47 కోట్ల లాభాన్ని అధిగమించింది. తన విజయాలలో భాగంగా, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు పోలారెడ్డి సాంబి రెడ్డి రూ.1.47 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ గోడౌన్ మొదటి అంతస్తును కళ్యాణ మండపంగా అభివద్ధి చేయాలని సొసైటీ యోచిస్తోంది. రెండో అంతస్తు భోజన ప్రయోజనాల కోసం కేటాయించేందుకు, లిఫ్ట్ సౌకర్యాన్ని ఏర్పాటుకు ప్రతిపాదన కూడా చేస్తోంది. ఈమేరకు సొసైటీ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 10న సొసైటీ సభ్యులకు రూ.39.46 లక్షల డివిడెండ్ పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకటరావు, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కెడిసిసిబి) చైర్మన్ చైర్మన్ నెట్టెం రఘురామ్, సిఇఒ ఎ.శ్యామ్ మనోహర్ పాల్గొంటారని తెలిపారు. 2024 - 25 సంవత్సరానికి దాదాపు 1,300 మంది సభ్యులు రూ.32.14 లక్షలు, 2023 - 24కి రూ.7.31 లక్షలు అందుకుంటారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అలాగే సొసైటీ మల్టీపర్పస్ గోడౌన్, మొదటి, రెండో అంతస్తుల ఆవరణలో కళ్యాణ మండపం, డైనింగ్ హాల్‌కు ఎమ్మెల్యే యార్లగడ్డ, కెడిసిసిబి చైర్మన్ నెట్టెం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సొసైటీ ఆర్థిక బలాన్ని హైలైట్ చేస్తూ నున్న పిఎసిఎస్ రూ.1.07 కోట్ల రిజర్వ్ ఫండ్, రూ.42.86 లక్షల బిల్డింగ్ ఫండ్, రూ.21.43 లక్షల కామన్ గుడ్ ఫండ్ (సిజిఎఫ్) నిర్వహిస్తోందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

భక్త కనకదాసుకు నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భక్త కనకదాసు జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కురుబ, గౌడ, దాస సమాజానికి ఆరాధ్య దైవంగా నిలిచిన భక్త కనకదాసు కర్ణాటకలోని గొప్ప భక్తుడు, ఆధునిక కవి, యోధుడు అని, నలచరిత్ర, హరిభక్తిసార, మోహన తరంగణి, రామ ధ్యాన చరిత్రే వంటి రచనలు చేసి సాహిత్యంతో సామాజిక విప్లవం సాధించ వచ్చని నిరూపించిన మహానుభావుడు అని ఆయన కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, ఏ బి సి డబ్ల్యూ ఓ ,ఎస్ హనుమ,నగర మున్సిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు, జిల్లా వ్యవసాయ శాఖ ఏడి మణిధర్ తదితరులు పాల్గొన్నారు.



భక్త కనకదాసుకు నివాళులర్పిస్తున్న అధికారులు

గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఆటంకం తొలగేనా...?

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం పట్టణ సుందరీ కరణ పనులలో భాగంగా తాత్కాలికంగా తొలగించిన మహాత్మా గాంధీ విగ్రహం పునఃస్థాపనకు కోర్టులో దాఖలైన పిటీషన్ ప్రధాన ఆటంకంగా నిలిచింది. దీంతో విగ్రహం పునఃస్థాప నకు మరింత ఇబ్బంది గా మార్చింది. జాతీయ రహదారి మధ్యలో ఉన్న గాంధీ విగ్రహం రోడ్డు విస్తరణ, సుందరీకరణకు ఆటంకంగా ఉండటంతో తొలగించి పక్కన పెట్టారు. అయితే తొలగించిన తిరిగి ఏర్పాటు చేసేందుకు శంఖుస్థాపన జరిగినప్పటి నుండి, దాని పునఃస్థాపన ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. ఇతర ముగ్గురు మాజీ ప్రధానమంత్రుల విగ్రహాల పునఃస్థాపనకు అనుమతి లభించి, ఆ పనులు వేగంగా ముందుకు సాగుతున్నప్పటికీ, గాంధీ విగ్రహం విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది.



ప్రధాన ఆటంకంగా కోర్టు కేసు : గాంధీ విగ్రహానికి శంకుస్థాపన జరిగి, పునఃస్థాపనకు అవసరమైన నిధులు సమకూరినప్పటికీ, ఆ స్థలంపై ఉన్న దుకాణాల యజమానులు దాఖలు చేసిన పిటీషన్ కారణంగా అన్ని పనులు నిలిచిపోయిన పరిస్థితి. ఈ కేసు పరిష్కారం అయ్యే వరకు విగ్రహ పునఃస్థాపన పనులు ముందుకు సాగే పరిస్థితి లేదు అనేది స్పష్టంగా ఉంది. ఈ సమస్యకు త్వరిత పరిష్కారం కావాలని ఆర్య వైశ్య సంఘం సభ్యులు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలకు పైగా విరాళాలు వచ్చాయని, విగ్రహం పున:స్థాపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఉయ్యూరు : నియోజకవర్గంలో రానున్న జనవరి నాటికి రూ.200 కోట్ల నిధులతో అభివృద్ధి పను లు పూర్తిచేసేలా ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు మున్సిపాలిటీ సాధారణ నిధులు రూ.18 లక్షలతో సీసీడ్రెయినేజి ని ర్మాణం, రూ.20లక్షలతో డ్రెయిన్, డ్రైనేజి స్లాబు, రూ. 14లక్షలతో కాటూరు రోడ్డు లో సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి శిలాఫల కాలు ఆవిష్కరించి, రూ.40 లక్షలతో నిర్మించిన తారురోడ్డు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ వి.సత్యనారయణ, మాజీ చైర్మన్ పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ జయదేవ్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



కాటూరు రోడ్డులో డ్రైనేజి నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

మహిళకు చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలోని 8 వ వార్డ్ ఇందిరమ్మ కాలనీకు చెందిన బరకతున్నిసాకు రోడ్డు ప్రమాదంలో కుడికాలు విరగడంతో ఇల్లుగడవటం చాలా కష్టంగా ఉన్న పరిస్థితులను తెలుసుకొని హ్యూమానిటీ ఫౌండేషన్ అధ్యక్షురాలు నూర్జహాన్ బియ్యం కట్ట, నిత్యావసర సరుకులు, పండ్లును శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ నూర్జహాన్, ప్రొఫసర్ సల్మా బేగం, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్, సభ్యురాలు సయ్యద్ సల్మా పాల్గొన్నారు.

'వికాస్'లో విజయవంతంగా ఫస్ట్‌సోర్స్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నున్న గ్రామంలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో బెంగళూరుకు చెందిన ప్రముఖ ఐటీ సంస్థ ఫస్ట్‌సోర్స్ వారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 146 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ విభాగం అధిపతి ఎం. అరుల్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.వడ్డీ కాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి నరేడ్ల సత్యనారాయణ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల జరిగిన 37వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపి యన్‌షిప్ పోటీలలో ఎన్‌టిఆర్ స్టేడియం స్కేటి ంగ్ క్రీడాకారులు వివిధ విభాగాలలో విజయం సాధించడం అభినం దనీయమని స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు అన్నారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో స్కేటింగ్ పోటిలలో విజయం సాధించిన క్రీడాకారులను అభినందించారు.



విజేతలతో స్టేడియం కమిటి సభ్యులు

బాలుడికి మైత్రీ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి-పెడన : మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ మరో సార్థకమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. పెడన మండలం రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన బైలపాటి అంకమ్మరావు కుమారుడు బైలపాటి హర్షవర్ధన్ బాబు రెండు సంవత్సరాలుగా కేన్సర్ వ్యాధితో బాధపడున్నాడు. దీంతో పౌండేషన్ తరతపున డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం రెండు నెలలకు సరిపడా సుమారు పదివేల విలువైన మెడిసిన్స్ కొనుగోలు చేసి కుటుంబ సభ్యులకు శనివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఏ.ఆర్.కే. వరప్రసాద్ , ఉపాధ్యక్షులు రిలాక్స్ టీ ప్రసాద్ , ఫుడ్ కమిటీ చైర్మన్ చొప్పర అనిల్ ,గౌరవ సభ్యులు రామకష్ణ మాస్టారు పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం పూషడంలో గ్రామంలో కొలువై ఉన్న కోదండ రామాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. తుమ్మల నందీశ్వరరావు - సత్యవాణి దంపతులు, ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల విరాళాలు రూ.40 లక్షల అంచనాతో ఈ ఆలయ పునర్ నిర్మాణం చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భీమా వెంకటేశ్వరరావు - సత్యవాణి దంపతులు శంకుస్థాపన పూజలు చేశారు. వేద పండితులు అతిథులను వేద ఆశీర్వచనం అందించగా, కమిటీ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు, సర్పంచ్ అంకం మారుతీరావు, ఈమన బాలయ్య, అంకం రాంబాబు, కఠారి ఆది, గల్లా జోలయ్య తదితరులు పాల్గొన్నారు.



బొప్పాయి సాగువైపు రైతుల మొగ్గు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గంలో నీటి వసతి ఉన్న రైతులు బొప్పాయి తోటలు సాగు చేస్తున్నారు. కాలం అనుకూలిస్తే ఖర్చులుపోనూ ఎకరానికి రూ.50 వేల ఆదాయం వస్తుంది. ఎనిమిది మాసాల కాలంలోనే పంట దిగుబడి చేతికొస్తుంది. దీంతో రైతులు బొప్పాయి సాగుకు మొగ్గు చూపుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అనేక పండ్ల మొక్కల పెంపకానికి నూరు శాతం రాయితీ ఇస్తున్న ప్రభుత్వం.. బొప్పాయి మొక్కలకు ఇవ్వడం లేదు. దీంతో ఈ పంట సాగు చేసే మెట్ట ప్రాంత రైతులు విస్మయం చెందుతున్నారు.

ఉద్యానశాఖ ద్వారా బొప్పాయి సాగుకు హెక్టారుకు రూ.18 వేలు మంజూరు చేస్తున్నారు. ఉపాధి హామీ ద్వారా అయితే ఎక్కువ మొత్తం మంజూరుకు వీలుంది. నందిగామ, వీరులపాడు, చందర్లపాడు మండలాల పరిధిలో కేవలం 5 హెక్టార్లలో మాత్రమే బొప్పాయి మొక్కలు సాగు చేయాలని తొలుత లక్ష్యం విధించారు. ఆ మేరకు 5 హెక్టార్లలో మొక్కలు నాటించారు. అదనంగా మరో 15 హెక్టార్లలో బొప్పాయిమైంది. సాగుకు ప్రతిపాదనలు పంపామని నందిగామ ఉద్యాన అధి కారిణి వర్ధిని చెప్పారు.

బొప్పాయికి దక్కని రాయితీ ?

రైతులు సాగు చేసిన పంటలకు సపోటకు , దానిమ్మకు రాయితీ ఇస్తున్నారు. ఈ పద్ధతిలోనే నూరుశాతం రాయితీతో బొప్పాయి మొక్కలు ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. ఎకరానికి 1050 బొప్పాయి మొక్కలు నాటిస్తారు. వీటి కొనుగోలుకు రూ.30 వేలు ఖర్చు పెడుతున్నారు. ఈ పంటను ఉపాధిహామీకి అనుసంధానిస్తే రైతులకు వెసులుబాటు ఉంటుంది. ఉద్యాన శాఖ ద్వారా నందిగామలో బొప్పాయి సాగుకు



రాయితీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు చెప్పాం.. ఎపిఒ శరత్

ఉపాధి హామీ పథకంలో బొప్పాయి మొక్కలకు రాయితీ ఇవ్వడం లేదు. ఈ పంట ఫల సాయం ఎనిమిది మాసాలకే వస్తుంది. తరువాత తోట తొలగించాలి. దీంతో వీటికి రాయితీ ఇవ్వడం లేదు. రాయితీ ఇవ్వాలని ఉన్నతాధికారులకు తెలియజేశాం.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : తంగిరాల

ప్రజాశక్తి-కంచికచర్ల : రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన అకాల తుపాను, వరదల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో 12 శాతం తేమ కలిగిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. రైతులు తమ పంటను నేరుగా కేంద్రానికి తీసుకెళ్లి న్యాయమైన ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ, ఎడి రాజబాబు, బయ్యర్ బాల నాయక్, ఎఎంసి వైస్ చైర్మన్ తోట రవి, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

'సిద్ధార్థ' యాజమాన్యం చొరవతో మట్టి రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో సిద్ధార్థ హైస్కూల్ వద్ద రోడ్డుకు మోక్షం లభించింది. ఇటీవల వర్షాలకు గుంతలమయమై వర్షపు నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో సిద్ధార్థ హైస్కూల్ యాజమాన్యం స్పందించి సొంత నిధులతో మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. దీనిపై హైస్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు, స్కూల్ బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతుందని, ప్రభుత్వం స్పందించకపోవడంతో తామే సొంత నిధులు వెచ్చించి మట్టి రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. దీంతో సిద్ధార్థ హైస్కూల్ యాజమాన్యానికి పలువురు అభినందనలు తెలిపారు.





పశువులను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-వీరులపాడు : ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాల సమయంలో చలిగాల నుంచి పశువులను కాపాడుకోవడం చాలా అవసరమని పశు వైద్య అధికారి డాక్టర్ మురళీ కృష్ణారెడ్డి తెలిపారు. వీరులపాడు మండలం ఎల్లంకి పశు వైద్య అధికారి డాక్టర్ మురళీ కృష్ణారెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పశువులకు సరైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పశువుల మీద ఈగలు, దోమలు, గోమార్లు వంటివి చేరకుండా డెల్టాన్ నితిన్ సైఫర్ కార్బరిల్ వంటి కీలక నాశనలను శుభ్రమైన నీటితో కలిపి స్ప్రే చేయాలన్నారు. ప్రధానంగా ప్రాణాంతకమైన కుందేటి ఎర్రి ఎర్ర మూత్ర వ్యాధి వంటి జబ్బులు బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. జీవాలు వ్యాధుల బారిన పడకుండా టీకాలు వేయించాలని తెలిపారు. వీరులపాడు పశు వైద్య అధికారి డాక్టర్ రమ్య రైతులతో మాట్లాడుతూ పకృతి వైపరీత్యాల వల్ల రైతులు జీవాలను కాపాడుకోవడానికి తప్పనిసరిగా పశువులకు బీమా చేయించుకోవాలని తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: పశ్చిమ ఇబ్రహీంపట్నంలోని మసీదు రోడ్డు గుంటలు పడి రోడ్డు అధ్వానంగా తయారైంది. స్టానికులు కౌన్సిలర్ రావి అనూష దృష్టికి తీసుకురాగా, ఆమె చైర్మన్ చిట్టిబాబు దష్టి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రూ.16 లక్షల సిఆర్‌డిఎ నిధులతో రోడ్డు నిర్మాణానికి చైర్మన్ చిట్టిబాబు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ అభివద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి మణిరాజ్ (ఫణి), స్థానిక ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుడు భూషణంకు సన్మానం

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు గ్రామానికి చెందిన బెజ్జం భూషణంను బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.



కంచికచర్ల మేజర్ పంచాయతీలో సానిటరీ మేస్త్రిగా పని చేస్తున్న బెజ్జం భూషణంకు ఇటీవల స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ అవార్డు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భూషణంను సన్మానించింది. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ సలహాదారులు పిల్లి స్వామిదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వై.హరిబాబు హాజరై మాట్లాడుతూ.. జీవితంలో కష్టాలను ఎదుర్కొని, నీతి నిజాయితీ, ఉంటేనే ఇలాంటి అవార్డులు వస్తాయని తెలిపారు. తంగిరాల సోనీ మాట్లాడుతూ నీతి నిజాయితీతో పని చేస్తే అవార్డులు వాటంతటా అవే వస్తాయని తెలిపారు. బిఎస్‌ఐ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ నిజాయితీతో పని చేసిన వారికే సత్కారాలు పొందే అర్హత ఉంటుందన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చందర్లపాడు: చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన వేల్పుల మైక్ సుధా గుండెపోటుతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి ఆసా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మార్కపూడి శ్రీనివాసరావు, ట్రస్ట్ చైర్మన్ జెర్రిపోతుల చిన్నబాబు, ట్రస్ట్ సభ్యులు మొండితోక ప్రభుజి, మార్కపూడి బ్యాంక్ ప్రసాద్, ఉలవలపూడి నాతానియేల్, మార్కపూడి వర కుమార్, ఆయా పార్టీల నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, బుగ్గినేని సురేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆసా ఫౌండేషన్ సభ్యులు రూ.4 వేలు ఆర్థిక సాయాన్ని సుధాకర్ తండ్రి వేల్పుల విల్సన్‌రావుకు అందజేశారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



గోసంరక్షణకు విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి : తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలోని ఎన్జీవోస్ కాలనీకి చెందిన అన్వడి ముఖేష్‌రెడ్డి, రవళి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని గోసంరక్షణకు రూ.10,116 విరాళంగా ఆలయ అధికారులకు శనివారం అందజేశారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్‌కు రాఘవేంద్ర

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఢిల్లీ యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైన నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్-2025 తొలి రోజు శనివారం దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, అధికారులు, అర్బన్ పాలసీ నిపుణులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఎపి సీడీఎంఎ సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి, స్మార్ట్ సిటీ కాన్సెప్ట్, మున్సిపల్ పరిపాలనలో నూతన పద్ధతులపై జరిగిన చర్చల్లో భాగమయ్యారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ప్రారంభించి మాట్లాడారు. భారతదేశ అభివృద్ధిలో పట్టణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రతి నగరం పరిపాలనలో పారదర్శకత, సాంకేతికత, ప్రజా భాగస్వామ్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ "ఇలాంటి జాతీయ స్థాయి సమావేశాలు మున్సిపల్ స్థాయి అధికారులకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి రాష్ట్ర స్థాయిలో కూడా నిర్వహిస్తే పట్టణ అభివృద్ధికి మరింత దిశానిర్దేశం లభిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జగ్గయ్యపేట మున్సిపాలిటీలో అనుసరించదగిన పలు సరికొత్త ఆలోచనలను తెలుసుకున్నట్లు తెలిపారు.



దేవాలయాల పాలక వర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ వేంకటాచల స్వామి దేవస్థానాలకు నూతన పాలకవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ వేంకటాచల స్వామి దేవస్థాన ప్రాంగణంలో దేవాదాయ శాఖ గన్నవరం ఇన్‌స్పెక్టర్ అనురాధ పర్యవేక్షణలో పదవీ స్వీకారాన్ని గ్రూపు దేవాలయాల ఈఓ దుర్గా ప్రసాద్ చేయించారు. శ్రీవేంకటాచల స్వామి దేవస్థానం చైర్మన్‌గా పర్వతం శ్రీనివాసరావు, రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్‌గా జంగాల మురళీలతో పాటు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, ఎఎంసి మాజీ చైర్మన్ తాళ్లూరి రామారావు, కౌన్సిలర్లు షేక్ హుస్సేన్, జీడిమళ్ళ సత్యవతి, తిరువూరు సొసైటీ చైర్మన్ కంచి బాబీ, తదితరులు పాల్గొన్నారు.



తిరుపతమ్మను దర్శించుకున్న డిసిపి

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతమ్మ ఆలయ పూజారులు, వేద పండితులు లక్ష్మీనారాయణకు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సిఐ వెంకటేశ్వరావు, ఎంఎస్టి అర్జున్ తదితరులు పాల్గొన్నారు



జోగి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: నకిలీ మద్యం కేసులో అరెస్టైన మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబ సభ్యులను వైసిపి నేతలు, మాజీ మంత్రి వెల్లంపల్లి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, మొండితోక జగన్మోహన్ రావు, సర్నాల తిరుపతి రావు, రుహుల్లా ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందంటూ ధ్వజమెత్తారు. అక్రమ మద్యం కేసులో కక్ష పూరితంగానే జోగి రమేష్‌ను జైల్లో పెట్టిందని ఆరోపించారు. జోగిని కలవడానికి వెళ్ళిన కుటుంబ సభ్యులపై కేసులు పెట్టడం హేయమైన చర్యంటూ ఎద్దేవాచేశారు. వైసీపీతోపాటు జగన్మోహన్ రెడ్డి జోగి కుటుంబానికి మద్దతుగా ఉంటుందంటూ స్పష్టంచేశారు.

విశ్రాంత ఉపాధ్యాయురాలు మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : పెనుగంచిప్రోలుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఫేక్ ఖానాభి (72) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలికి భర్త కుమారుడు ఉన్నారు. ఆమె భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ ప్రముఖులు గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, మల్లెపాటి ప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షులు షేక్ నవాబు జానీ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, వేల్పుల రవికుమార్ సంతాపం తెలిపారు.

తక్కెళ్లపాడు మాజీ సర్పంచ్ వీరయ్య మృతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం తక్కెళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ మార్కాపూడి వీరయ్య శనివారం మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. 1952 సంవత్సరంలో ఓల్డ్ ఎస్ఎస్ఎల్‌సి విద్యను పూర్తి చేశారు. సర్పంచ్‌గా వీరయ్య తక్కెళ్లపాడు అభివృద్ధికి కృషి చేశారు. రోడ్లు, సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ నిర్మించారు. వీరయ్య మృతికి మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు, డాక్యుమెంట్స్ రైటర్ ఈశ్వరప్రగాఢ శేషగిరిరావు, రేపల మోహన్‌రావు సంతాపం తెలిపారు.





విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న సమరం

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. శనివారం గుడివాడ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల పరిశీలనలో భాగంగా నలంద హైస్కూల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ గుడివాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలన్నీ పరిశీలించగా ముఖ్యంగా విద్యార్థులు మధ్యాహ్నం భోజనం నాణ్యత తక్కువగా ఉందని, డ్రింకింగ్ వాటర్ సమస్య ఉందని విద్యార్థులు చెప్పారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్షయపాత్ర ద్వారా వచ్చే భోజనం నాణ్యత పెంచాలన్నారు. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఆరో ప్లాంట్లను సమస్యను పరిష్కరించాలన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

విఘ్నేశ్వర ఆలయంలో హోమం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శనివారం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు 130 మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినం, పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం దేవాల యంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు తెలిపారు. హోమ పూజల్లో దేవస్థాన కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచనేని శైలజ, విజయలక్ష్మీ, శారద. దుర్గాభవాని, గణపతి శాస్త్రి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఐటిఐ కళాశాలలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

ప్రజాశక్తి - గుడివాడ : ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా ఈనెల 10వ తేదీన గుడివాడ కేబిఆర్ గవర్నమెంట్ ఐటిఐ కాలేజీలో ఉదయం 10 గంటలకు జరుగనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్/కన్వీనర్ ఓ. మంజులాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను అప్రెంటిస్‌గా చేర్చుకుంటారని, ఐటిఐ పాస్ అయ్యి అప్రెంటిస్ పూర్తికాని అభ్యర్థులు అన్ని ట్రేడులవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలన్నారు. వివరాల కోసం 08674-295953 నెంబరును సంప్రదించాలన్నారు.

దోకిపర్రు ఆలయం కిటకిట

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో విచ్చేసిన భక్తులతో శనివారం స్వామివారి సన్నిధి కిటకిటలాడింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేలాది మందికి అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధర్మకర్తలు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

నిధుల విడుదలపై బహిరంగ చర్చకు రావాలి

- బుద్ధప్రసాదుకు సింహాద్రి సవాల్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అసత్య ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు హితువు పలికారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ చీకటి రాజకీయాలు చేయడంలో బుద్ధ ప్రసాద్ సిద్ధహస్తుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం కాలంలో ఏటి మొగ్గ ఎదురు మొండిబ్రిడ్జి నిర్మాణానికి రూ 109 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఆ నిధులను జగన్మోహన్ రెడ్డి పక్కదారి పట్టించినట్లు బుద్ధ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని రమేష్ బాబు సవాల్ విసిరారు. నాగాయలంక మండలంలో ఎదురు మొండి దీవుల అభివద్ధికి ఏమాత్రము ఇష్టపడని బుద్ధ ప్రసాద్, తమ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే, వాటిని అప్పటి ఎంపీ వల్ల పనేని బాలశౌరి ఆయన స్నేహంతో నాబార్డు అధికారి ద్వారా మంజూరు చేయించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అదేవిధంగా అవనిగడ్డ కోడూరు రహదారి మంజూరు చేస్తే పనులు జరుగుతుండగా ఎన్నికలు



మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

రావడంతో నిర్మాణం ఆగిపోగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ పనులు కొనసాగించకుండా ఆపింది ఎవరో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఒక పట్ల వారి పాలెం నుండి ఓఎన్జిసి రోడ్డు నిర్మాణానికి వారు అనుమతి తెలిపితే ఆ నిర్మాణం జరగకుండా అడ్డుకున్నది బుద్ధ ప్రసాద్ కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఏవి నెరవేర్చకుండా ఇతరులు చేసిన పనులను తమ పనులుగా చెప్పుకోవడం బుద్ధ ప్రసాద్ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఎంపీని నియోజకవర్గానికి సక్రమంగా రానివ్వని బుద్ధ ప్రసాద్ తామేదో బ్రిడ్జి నిర్మాణానికి అడ్డుపడినట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్లను రమేష్ బాబు, వైసిపి నాయకులు ఆవిష్కరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చల్లపల్లి పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అవనిగడ్డ బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వీలైనంత మేరకు ప్రభుత్వం ద్వారా చేయగలిగిన సహాయం చేస్తామని తెలిపారు. ధాన్యం సొమ్ము 48 గంటల లోపు చెల్లించిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ యువ



నాయకులు మండలి వెంకట్రామ్, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, రైతులు పాల్గొన్నారు.



కార్తీక వనసమారాధన

ప్రజాశక్తి-పామర్రు : కార్తీకమాస అన్న సమారాధన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఐక్యత ఏకాభిప్రాయం ఏర్పడుతుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక విష్ణాలయం కళ్యాణ మండపంలో శనివారం జరిగిన రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్ ,బందర్ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి దాలిపర్తి ప్రసాద్, మండల తెలుగు యువత కార్యదర్శి పి.సందీప్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి ఘంటసాల : మొంథా తుఫాను కారణంగా పని దినాలు కోల్పోయిన చేనేత కార్మికులకు 287 మందికి ప్రభుత్వం మంజూరు చేసిన సాయాన్ని శనివారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ పంపిణీ చేశారు. ఒక్కొక్క కార్మికునికి 50 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పంచదార, లీటర్ పామాయిల్ ప్యాకెట్తో కూడిన కిట్ను అందించారు. తహసీల్దార్ బి.విజయ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకష్ణ, పిఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు పాల్గొన్నారు.

జైల్లో భాస్కర్‌రెడ్డితో మూలాఖత్

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఎన్ఆర్ఐ మాలపాటి భాస్కర్‌రెడ్డిని అవనిగడ్డ సబ్ జైల్లో నియోజకవర్గ వైసీపీ యువ నాయకులు సింహాద్రి వికాస్ శనివారం ములాకత్ అయ్యారు. పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీ వింగ్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ భాస్కర్ రెడ్డి గతంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారని ఆరోపిస్తూ అతనిపై ప్రభుత్వం కేసులు బనాయించింది.. అలాగే ఇటీవల భాస్కర్‌రెడ్డి తండ్రి మరణించడంతో విదేశాల నుండి తండ్రి అంత్యక్రియలకు వచ్చిన భాస్కరరెడ్డిని అరెస్టు చేసి పెనమలూరు స్టేషన్కు తరలించి, కేసు పెట్టి అవనిగడ్డ సబ్ జైలుకు రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డిని సింహాద్రి వికాస్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. వైసిపి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు చింతలపూడి లక్ష్మీనారాయణ, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నలుపుర్తి రమేష్, పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జై గోపాల్, నాగాయలంక మండల ప్రచార విభాగం అధ్యక్షులు గుంటూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



భేటీ అయ్యేందుకు వెళ్తున్న వికాస్, తదితరులు



గృహ నిర్మాణానికి సాయం

ప్రజాశక్తి-పమిడిముక్కల : పి4 ద్వారా పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. పమిడిముక్కల మండలంలోని పెనుముచ్చ గ్రామంలో ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు ఇల్లు కూలిపోయిన కొల్లూరు బేబీకు ఇల్లు కట్టుకునేందుకు 82 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మువ్వ రామును ఎంఎల్ఎ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పి4 కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలను మరింతమంది ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని వినతి



ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలోని చిట్టూర్పు గ్రామానికి చెందిన కొడాలి పిఎసిఎస్ చైర్మన్ గుత్తికొండ సాయిప్రసాద్ శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని చిట్టూర్పు గ్రామం లో కళ్యాణ మండపం ఏర్పాటుకు తగిన నిధులు తిరుమల - తిరుపతి దేవస్థానం నుంచి మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా చల్లపల్లి నుండి పామర్రు రోడ్‌లోని గుంతలు పూడ్చడానికి తగిన నిధులు మంజూరు చేయమని వినతి పత్రం అందించారు.



జంపన వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఎంఎల్ఎ బోడేప్రసాదు

టిడిపి కంకిపాడు మండల అధ్యక్షుడిగా జంపన

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు తెదేపా మండల పార్టీ అధ్యక్షుడిగా పునాదిపాడు మాజీ సర్పంచ్, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జంపన వెంకటేశ్వరరావు నియమి తులయ్యారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ గతంలో సర్పంచిగా పని చేసిన అనుభవం, సౌమ్యుడుగా మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులను కలుపుకుని పని చేస్తారని నమ్మకంతో అన్ని గ్రామాల నాయకులు పెద్దలు సూచించిన ప్రకారం మండలధ్య క్షుడిగా ఎన్నిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనరామకోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, సీనియర్ నేత తుమ్మలపల్లి హరికష్ణ, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : కుంభం పాండురంగారావు జన్మదిన వేడుక సందర్భంగా శాంతి వృద్ధుల ఆశ్రమంలో దుప్పట్లు, పండ్లు, అన్నదానం కార్యక్రమం చేసి మానవత్వాన్ని చాటిన కుంభం కుటుంబ సభ్యులు అభినందనీయులని సామాజిక కార్యకర్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్కె) అన్నారు. శనివారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధుల ఆశ్రమంలో కుంభం పాండురంగారావు జన్మదిన వేడుక సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వద్ధులకు దుప్పట్లు, పండ్లు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

దివిసీమ ప్రాజెక్టులకు మోక్షమెప్పుడో ?

సముద్రతీరంలోని దివిసీమకు వాయిగుండాలు, తుపానుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను, పంటలను సంరక్షించేందుకు అవసరమైన కీలక ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయి. అంఛనాలు పూర్తి చేసిన ప్రాజెక్టుల నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు ఇవ్వడంలోనూ జాప్యం జరుగుతోంది. దీంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం ఎప్పటికప్పుడు భారీగా పెరిగిపోతోంది. ఈ క్రమంలో దివిసీమలోని కీలక ప్రాజెక్టులకు మోక్షమెప్పుడు లభిస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలం ఏటిమొగ నుంచి ఎదురుమొండి దీవులకు రాకపోకలు సాగించేందుకు ప్రజలు పంట్ ఉపయోగిస్తున్నారు. దీవుల్లోని 10 గ్రామాల్లోని 10 వేల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సమయంలోనూ దీవుల్లోని గ్రామాల్లో సహాయ కార్యక్రమాలు అందించడానికి వెళ్లడం ప్రభుత్వ అధికారులకు సమస్యగా మారింది. వరదల సమయంలో పంట్‌ను నిలిపివేస్తారు. తీరంలోని ఏటిమొగకు ఎదురుమొండి దీవులను అనుసంధానం చేస్తూ వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులకు అనేక విజ్ఞప్తులు చేశారు. ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పాలకపార్టీలు ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. దశాబ్దాలుగా హామీలు ఆచరణ రూపం దాల్చలేదు. 2022-23లో వంతెన నిర్మాణానికి నాబార్డ్ రూ.109 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ కాలంలో గన్నవరం ఎంపి బాలశౌరి, అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మధ్య చోటు చేసుకున్న

వీక్షణం

విబేధాలతో వంతెన నిర్మాణం ముందుకు సాగలేదు. ఈ కాలంలో వంతెన నిర్మాణ వ్యయం సగానికి సగం పెరిగింది. తాజాగా రూ.160 కోట్లు వ్యయం అవుతుందని అంఛనా వేశారు. పెరిగిన నిర్మాణ వ్యయం రూ.51 కోట్లను రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సహాయం (సాస్కీ) ద్వారా మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

దివి తాలూకాలో ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు ఉన్నాయి. సముద్రతీరం, నదులు, డ్రెయిన్‌లు సముద్రంలో కలిసే ప్రాంతాల్లో ఆటుపోట్లకు సముద్రపు ఉప్పు నీరు వ్యవసాయ భూముల్లోకి చొచ్చుకురాకుండా 1977 ఉప్పెన తర్వాత ఔట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించారు. నదులు, డ్రెయిన్‌లలోని నీరు సముద్రంలోకి వెళ్లేందుకు అనువుగా సముద్రపు నీరు నదులు, డ్రెయిన్లలోకి రాకుండా ఉండేలా షట్టర్‌లను అమర్చారు. ఔట్‌ఫాల్ స్లూయిజ్‌లను సరైన పద్ధతిలో నిర్వహించకపోవడంతో ధ్వంసమయ్యాయి. కోడూరు, నాగాయలంక మండలాల్లో ఐదు వేల ఎకరాల్లో పంట భూములు సముద్రపు నీటితో ముంపుకు గురవుతున్నాయి. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో ఏడు ఔట్‌ఫాల్ స్లూయిజ్‌ల నిర్మాణం, మరమ్మతులకు రూ.3,044.50 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను డ్రైనేజీ అధికారులు పాలనాపరమైన ఆమోదానికి పంపారు. దశాబ్ధకాలంగా పాలనాపరమైన అనుమతులు రాలేదు. స్లూయిజ్‌లపైన ప్రభుత్వం చర్చించింది. ఈ నేపథ్యంలో దశాబ్దాలుగా పెండింగ్‌లోని కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి సమస్యల సుడిలోని దివి ప్రజలను గట్టెక్కించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సి ఉంది.

డిఎస్ఆర్‌వి ప్రసాద్



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం : మండలంలోని పుల్లూరు అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్‌ఎం కుసుమకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న గూడూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారని, ఈ పోటీలలో.అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - చిలుకూరు వారి గూడెం విద్యార్థినీ విద్యార్థులు అండర్ - 17 కేటగిరీలో చల్లా స్వాతి, సగ్గుర్తి సాక్షి ఎంపిక కాగా, స్టాండ్ బైగా అండర్ - 14 కేటగిరీలో చింతా సుప్రియ, దుర్గం మధు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్తిపాటి శ్రీనివాస రావు, పల్లపు శ్రీనివాస రావులను ఆమె అభినందించారు.



క్రికెట్‌లో 'విపి సిద్ధార్థ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల తుది రోజు ఉత్తేజకరంగా సాగింది. వీరమాచనేని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఆతిథ్యమిచ్చిన ఈ పోటీల్లో మొదటి సెమీ ఫైనల్‌లో విపి సిద్ధార్థ జట్టు 85/6 పరుగులు సాధించగా, ప్రత్యర్థి జట్టు ఉయ్యూరు విశ్వశాంతి 51 పరుగులకు ఆలౌట్ అయింది. 34 పరుగుల తేడాతో విపి సిద్ధార్థ విజయం సాధించగా మాస్టర్ నిఖిల్ సాయి 5 వికెట్లు తీసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. రెండో సెమీ ఫైనల్‌లో సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్, ఏలూరు - డాక్టర్ కెఎల్పి పబ్లిక్ స్కూల్, గుంటూరు జట్లు తలపడ్డాయి. డాక్టర్ కెఎల్పి పబ్లిక్ స్కూల్ 61 పరుగులు చేయగా శ్రీ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ 9 ఓవర్లలో 62 పరుగులు చేసి 1 వికెట్ తేడాతో గెలిచి ఫైనల్స్‌కి ప్రవేశించింది. ఫైనల్ మ్యాచ్‌లో విపి సిద్ధార్థ జట్టు కెప్టెన్ మాస్టర్ పూజిత్ సాయి టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. ప్రత్యర్థి జట్టు 59/9 (12 ఓవర్లు) పరుగులు చేసింది. అనంతరం విపి సిద్ధార్థ జట్టు సమర్థవంతంగా బ్యాటింగ్ చేసి 9.1 ఓవర్లలో 60 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో గెలుపొందారు. బెస్ట్ బౌలర్‌గా మాస్టర్ నిఖిల్ సాయి, టాప్ స్కోరర్‌గా మాస్టర్ షేక్ నయెల్, బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా కెప్టెన్ మాస్టర్ షాహుల్ (సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్) ఎంపికయ్యాడు. విజేత జట్టు కెప్టెన్ మాస్టర్ పూజిత్ సాయి టోర్నమెంట్ బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా పాల్గొన్న అన్ని జట్ల క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు సమన్వయాన్ని నిర్వాహకులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు మల్లేల విద్యార్థులు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని మల్లెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అర్.శేషంరాజు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న బుధవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో అండర్ 14 విభాగంలో



ఖోఖో, 7న గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 17 విభాగాలలో కబడ్డీ జిల్లా స్థాయి ఎంపికలు జరిగాయని చెప్పారు. ఖోఖోకు జి.జ్ఞానేశ్వర్, కబడ్డీకి జీ.చైతన్య రాష్ట్రాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు పీఈటి అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

భవానీ దీక్షల విరమణ బందోబస్తుపై సమీక్ష

ప్రజాశక్తి-విజయవాడ : భవాని దీక్ష విరమణ, బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన అధికారులు, ఇతర పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో వచ్చే నెల 11 నుండి 15 తేదీ వరకు భవాని దీక్ష విరమణలకు చేసే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, హెూల్డింగ్ ఏరియాలను ఉపయోగించుకుని క్యూలైన్లలో రద్ది, స్నానఘాట్ల వద్ద రద్దీ, ప్రసాదం కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించి భక్తులకు



త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా, గిరి ప్రదక్షణ సమయంలో భవాని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సామాన్య ప్రజలు, వాహనధారులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి వీలుగా గత సంవత్సరం రూపొంధించిన ప్రత్యేకమైన యాప్‌ను ఆధునీకరణం చేసి దానిలో అమ్మవారి దర్శనం వివరాలు, ముందస్తు సమాచారం, ప్రసాదాలను ఆన్లైన్ ద్వారా ముందుగా బుక్ చేసుకునే విధంగా, బుక్ చేసుకున్న వారికి ప్రసాదాలు కౌంటర్ నందు త్వరగా ఇచ్చేవిధంగా, పార్కింగ్ ప్రదేశాలు, మెడికల్ పాయింట్లు, త్రాగునీరు ప్రదేశాలు, సమాచార కేంద్రం, గిరి ప్రదక్షణ, దర్శన సమయాలు పూజా విధానం మొదలగు అంశాలు అన్ని యాప్ లోనే ఉండేవిధంగా చూసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డి.సి.పి. కష్ణ కాంత్ పాటిల్, టెంపుల్ ఈఓ శ్రీనానాయక్ , ఎడిసిపి జి.రామకష్ణ, ఏసిపి శ్రీ దుర్గారావు , ఇన్‌స్పెక్టర్ గురు ప్రకాష్, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గంలోని 24, 58 డివిజన్‌లకు చెందిన 13 మందికి రూ.7,48,358 విలువ కలిసిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ఎటువంటి ఖర్చు లేకుండా, సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ అధ్యక్షులు కూర్మాపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి మల్లంపాటి రవికుమార్, ఇంచార్జ్ పిరియ సోమేశ్వరరావు, 24వ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడ్డేటి మురళి, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ : ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలోని ముఖ్య జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియమ నిభంధనలు, హెల్మెట్ ధరించడం



వలన కలుగు ఉపయోగాలపై శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ అధికారులు హెల్మెట్ ధరించి బైకులను నడిపిన వారిని, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులను, యూనిఫాం ధరించిన ఆటో డ్రైవర్లను, మోటారు వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందిస్తూ రోజా పూలను అందించారు. ఈ క్రమంలో సదరు వాహనదారులు ఇతర వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా డిసిపి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా చట్టాన్ని గౌరవిస్తూ, ప్రాణానికి విలువనిస్తూ సమాజానికి ఆదర్శంగా హెల్మెట్ ధరించిన, చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందించినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సమాజంలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా చట్టాలను గౌరవిచాలని, ప్రతిఒక్కరూ తమతమ గమ్య స్థానాలకు సురక్షితంగా వెళ్ళేందుకు రహదారి నియమ నిబంధనలకు అనుగుణంగా మోటారు వాహన నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. స్వీయ భద్రతే కుటుంబ భద్రత అని గుర్తు చేశారు.



మలబార్‌లో 'బ్రైడల్ జ్యుయలరీ షో ' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ 'బ్రైడల్ జ్యువెలరీ షో'ను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విజయవాడ షోరూంలో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూం మార్కెటింగ్ మోనేజర్ ఖాసిం మాట్లాడుతూ ఈ బ్రైడల్ జ్యువెలరీ షో ఈ నెల 8 నుండి 16వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయన్నారు. హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్' మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్' ఎరా' మొదలైనవి కూడా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ హెడ్ ఆర్జున్, దేదిప్య, మౌనికా సాయి, జన్ను, మౌని, తేజ పాల్గొన్నారు.

ఐడిబిఐ ఒటిఎస్ పథకం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐడిబిఐ బ్యాంక్ తన రికవరీ ప్రయత్నాలను పెంచడానికి "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన అనే ప్రత్యేక వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ప్రకటించిందని బ్యాంకు ప్రతినిధి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం 2022 మార్చి 31 వరకు వర్గీకరించబడిన రిటైల్ ఎన్పీఏలను కవర్ చేస్తుందన్నారు. రుణగ్రహీతల వారీగా మొత్తం గ్రాస్ ప్రిన్సిపల్ అవుట్ స్టాండింగ్ రూ.5 లక్షలు, అంతకన్నా ఎక్కువ రూ.5 కోట్ల వరకు పథకంలో పేర్కొన్న ఇతర అర్హత ప్రమాణాలకు లోబడి ఉంటుందని తెలిపారు. ఎన్‌పిఎలుగా వర్గీకరించబడిన, పథకం నిబంధనల ప్రకారం వారి బకాయిలను సెటిల్ చేయడానికి సిద్ధంగా ఉన్న రుణగ్రహీతలకు చట్టపరమైన చర్యలను నివారించడానికి అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.